జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 11-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 365 పేజీలు: 4 వెల: రూ.7

# అవినీతికి అడ్డా.. కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం




...ic S... pa... ...gations of corruption against Tahsildar ... Kothuru Mandal, Srikakulam District - Common ...proce... ...t Tahsildar and staff - AOCs issued - Appointment of Pr... Officer - ...ued.

(VIGILANCE.III) DEPARTMENT

G.O.RT.No. 549 Dated: 09-06-2025

Read the following:-
1. From the DG, ACB, Rc.No.92/RCO-VSK/2023-S.12, Dated: 06.11.2024.
2. G.O.Ms.No.189, Revenue (Vig.III) Dept., dt.09.06.2025.
3. G.O.Rt.No.543, Revenue (Vig.III) Dept., dt.09.06.2025.
4. G.O.Rt.No.544, Revenue (Vig.III) Dept., dt.09.06.2025.
5. G.O.Rt.No.545, Revenue (Vig.III) Dept., dt.09.06.2025.
6. G.O.Rt.No.546, Revenue (Vig.III) Dept., dt.09.06.2025.
7. G.O.Rt.No.547...
8. G.O... Revenue (Vig.III) Dept., dt.09.06.2025.

***

O...D E R:

Whereas, the Government Servants specified below are jointly concerned in a disciplinary case pertaining committed irregularities noticed by the Director General, Anti Corruption Bureau, Andhra Pradesh during the Surprise Check conducted in the O/o Tahsildar, Kothuru Mandal, Srikakulam District, on 24.01.2020: i) Sri Koppala Bala Krishna, Deputy Tahsildar ii) Smt. P. Bala, Tahsildar iii) Sri Mudila Sankara Rao, Deputy Surveyor iv) Sri P. Lakshmana Kumar, Junior Assistant, presently working as Mandal Revenue Inspector v) Sri B. Suresh, Deputy Tahsildar (Civil Supplies) vi) Sri V. Ravi Kumar, Village Revenue Officer, presently working as Senior Assistant.

2. Whereas vide G.O. 2nd read above, sanction has been accorded to initiate common disciplinary proceedings against the Public Servants mentioned at para-... above and accordingly, Articles of Charges have been issued vide G.O.s 3rd to ... re... above.

3. And w...as, it is considered that a Presenting Officer shoul... appointed to present the cas... ...half of the disciplinary authority in ...t of the article of charges.

(P.T.O)

*** ఎనిమిది మంది ఉద్యోగులపై చర్యలకు ఆదేశం * తేల్చేసిన ఏసీబీ అధికారులు * కొందరు అధికారుల అవినీతితో రెవెన్యూ శాఖకే మచ్చ * రెవెన్యూ శాఖలో కలకలం * అంతటా ఇదే చర్చ * కాసులిస్తే తప్ప పనులు జరగడం లేదనంటున్న బాధితులు * గ్రీవెన్స్‌లో సైతం అధిక శాతం ఫిర్యాదులు రెవెన్యూపరమైన అంశాలపైనే**

**శ్రీకాకుళం, జూన్ 10 (వార్త):** ప్రజల ఆకాంక్షలకు చిరునామా కావాల్సిన కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఇప్పుడు అవినీతికి చిరునామాగా మారిందని ప్రభుత్వ అధికారులే తేల్చేశారు. ఏకంగా ఎనిమిది మంది ఉద్యోగులపై చర్యలు చేపట్టాలని ఆదేశాలు రావడంతో రెవెన్యూ యంత్రాంగంలో ఒక్కసారిగా గుబులు పుట్టించింది. 2020 జనవరి 24న ఏసీబీ అధికారులు కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఆ రోజు నుంచే కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో కలకలం మొదలైంది. ప్రజల నుంచి లంచాలు తీసుకుని సేవల్ని అడ్డుకున్నారన్న ఆరోపణలతో ప్రారంభమైన ఈ తనిఖీలో, నిబంధనలకు వ్యతిరేకంగా అనేక చర్యలు వెలుగు చూశాయి. అప్పటి తహశీల్దార్ బాలాపై అనేక ఆరోపణలు ఉన్నాయి. 105 మీ సేవా దరఖాస్తులను నిర్లక్ష్యంగా పెండింగ్‌లో ఉంచడం, అనుమతి లేకుండా మీసేవ ఆపరేటర్లను కార్యాలయానికి రప్పించి కంప్యూటర్ ఆపరేటర్లకు దరఖాస్తులు అందజేయించడం, ప్రజలకు ఇవ్వాల్సిన 75 ఈ-పట్టాదార్ పాస్‌బుక్కులను కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వద్ద, మరో 30 పాస్‌బుక్కులను వీఆర్ఓ వద్ద ఉంచడం, ప్రైవేటు వ్యక్తులను అధికారికంగా నియమించకుండా కార్యాలయంలో పనిచేయించడం బయటపడింది. వసపా గ్రామానికి చెందిన వీఆర్ఓ వలేరూతు రవి కుమార్, తాను వీఆర్ఓగా పనిచేసిన సమయంలో 30 ఈ-పాస్‌బుక్కులను రైతులకు అందించకుండా కార్యాలయ అల్మారాలో ఉంచినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం ఆయన పొందూరులో డిప్యూటేషన్‌పై ఉన్నప్పటికీ, గత వైఖరిపై ప్రభుత్వ శాఖ చర్యలు చేపట్టింది.

## ఎనిమిది మంది ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు..

ఈ కేసులో కేవలం తహసీల్దార్ మాత్రమే కాదు, మొత్తం ఎనిమిది మంది రెవెన్యూ సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు ప్రారంభించింది. అధికారుల తీరును బట్టి చూస్తే, అవినీతి ఒక చెట్టు మాదిరిగా కార్యాలయం మొత్తాన్నే పాకినట్లు స్పష్టమవుతోంది. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఉప కలెక్టర్ కార్యాలయ అధికారులు, విద్యాశాఖ ఉపాధ్యాయులు సైతం విచారణలో సాక్షులుగా ఏసీబీ అధికారులు చేర్చారు. ఈ విచారణను ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి. రమణ నేతృత్వంలో కొనసాగింది.

## ప్రభుత్వం కఠిన వ్యాఖ్యలు..

ఈ ఘటనపై స్పందించిన రెవెన్యూ శాఖ అధికారులు, "ఇది ప్రభుత్వ పరిపాలనను పాడు చేసే చర్య. నైతికత, పారదర్శకతకు భంగం కలిగే వ్యవహారాలను సహించం. అవసరమైతే మరింత కఠినంగా వ్యవహరిస్తాం" అని హెచ్చరికలు కూడా చేశారు.

## మూసివేసిన కాగితాల్లో ప్రజల ఆకాంక్షలు!

తహసీల్దార్ కార్యాలయంలో అల్మారాల్లో పడేసిన దరఖాస్తులు, లంచాల కోసం ఆపేసిన సేవలు... ఇవన్నీ చూసిన వారికి ప్రభుత్వ యంత్రాంగం మీద నమ్మకం పోతున్నట్టే. ప్రజల కష్టాన్ని, సమయాన్ని తక్కువ చేసి అధికారంలో ఉండే వాళ్లు ఇలాగానే వ్యవహరిస్తే "సేవా భద్రత" అనే మాటలే శూన్యంగా మిగిలిపోతాయి. ఈ కేసు ఎలా మలుపుతీసుకుంటుందో చూడాలి... కానీ కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పుడైతే 'టెర్రర్' వాతావరణమే నెలకొంది. జిల్లా కలెక్టర్ కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడితే మరింత నిజం బయటపడే అవకాశం ఉందని మండలవాసులు చెబుతున్నారు.

# హరిశ్చంద్రపురంలో.. మర్డర్



*** హత్యచేసి పుస్తెలతాడు అపహరించిన గుర్తుతెలియని వ్యక్తులు * బంగారం కోసమే హత్య చేసి ఉంటారని అనుమానం * కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కోటబొమ్మాళి పోలీసులు**

**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, జూన్ 10 (వార్త):** పెద్ద హరిశ్చంద్రపురం గ్రామంలో దుంపల దాలమ్మ (68)ను మంగళవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దాలమ్మ మంగళవారం తెల్లవారు జామున సుమారు 3 నుండి 4 గంటల సమయంలో నిద్ర లేచి వాకిట ముగ్గు వేసుకుని టీ చేసుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తులు వీధి వైపు నుంచి ఆ ఇంట్లోకి ప్రవేశించి ఇనుప రాడ్‌తో తలపైన వెనుక నుండి కొట్టారు. ఆమె మెడలోని పుస్తెలతాడు పరారీ అయ్యారు. మృతురాలు భర్త కృష్ణమూర్తి ఆరోగ్యం బాగోలేక విశాఖపట్నంలో తన కుమారుడు దుంపల రామరావు ఇంటి వద్ద ఉంటూ చికిత్స పొందుతున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా అమె ఇంటివద్ద ఒంటరిగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన క్లూస్ టీం, అడిషన్ ఎస్పీ కె.శ్రీనివాస్, టెక్కలి సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వి.సత్యన్నారాయణలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలికి భర్తతో పాటు వివాహం అయిన ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్థం కోసం స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మృతురాలు కుమారుడు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై వి.సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాలమ్మ హత్యతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ఒడిశావాసుల మృతి



దైవదర్శనానికి వెళుతూ మృత్యువాత పడిన ఘటన కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లుపాడు గ్రామం వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఒడిశాలోని బరంపురనకు చెందిన గోకుల్ పండా, మిసినిపూర్‌కు చెందిన సుశాంత్ కుమార్ శబత్ (42), అతని కుమార్తె సంతోషి శబత్ (3)లు మంగళవారం బొలెరో వాహనంలో సింహాచలం బయలుదేరారు. ఎత్తురాళ్లపాడు గ్రామ సమీపంలోకి వచ్చే సరికి వెనుక నుంచి మినలీ వ్యాను బలంగా ఢీకొంది. దీంతో వీరు ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్ఐ వి.సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వ్యాన్ డ్రైవర్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.






జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




## కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, శ్రీకాకుళం (పెద్దపాడు)లో పలు తరగతులలో ఖాళీలను భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 16. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బండి లవ కుమార్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, అడ్మిషన్ కోరుకునే వారు జూన్ 16వ తేదీలోపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల మధ్య పాఠశాలను నేరుగా సంప్రదించవచ్చు. అందుబాటులో ఉన్న ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి: 4వ తరగతిలో కేవలం ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. 8, 9, 11వ తరగతులలో అందరికీ అవకాశం ఉంది. ఇక, 10, 12వ తరగతులకు కేటగిరీ 1, 2 అభ్యర్థులకు మాత్రమే (సీబీఎస్ఈ అఫిలియేటెడ్ పాఠశాలలో చదివిన విద్యార్థులకు) ప్రవేశం ఉంటుంది. మరింత సమాచారం కోసం పాఠశాల అధికారిక మెయిల్ kvsrikakulam@gmail.com ద్వారా లేదా నేరుగా పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## సైబర్ నేరాలు సంభవిస్తే తొలి గంట అత్యంత కీలకం

**-బాధితులు తక్షణమే 1930**

**టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫిర్యాదు చేయాలి**

**-డిజిటల్ అరెస్టులపై అప్రమత్తంగా ఉండాలి**

**-ఎస్పీ మహేశ్వర్ రెడ్డి**

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** సైబర్ నేరం, మోసం జరిగిన మొదటి గంట చాలా కీలకమని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బాధితుల పోగొట్టుకున్న నగదును రికవరీ చేయడానికి మొదటి గంట చాలా ముఖ్యమైనదన్నారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సైబర్ నేరాలపై మాట్లాడారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా గారు ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. బాధితులు పోగొట్టుకున్న నగదును రికవరీ చేయడానికి మొదట గంట చాలా కీలకమైనదని, ఆ సమయంలోనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫిర్యాదు చేసి బ్యాంక్ అకౌంట్, వ్యక్తిగత వివరాలు తెలియజేసిన ఎడల కొంతమేరకు పోగొట్టుకున్న నగదును సైబర్ నేరగాల నుంచి రికవరీకి అవకాశం ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని సైబర్ కేసులు నమోదదైనావని ఆయా కేసుల్లో సుమారుగా 7 కోట్లు మేరకు నగదు బాధితులు నుంచి సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగిందని ఆయా ఫిర్యాదులు మేరకు రెండున్నర కోట్లు వరకు నగదును ఫ్రీజ్ చేశామని ఇప్పటికీ జిల్లాలో పలు కేసులలో 60 లక్షల నగదును కోర్టు ద్వారా బాధితులకు(రిఫండ్) అందజేయడం జరిగిందని తెలిపారు. విజయవాడ తర్వాత శ్రీకాకుళం జిల్లాలో ఈతరహాలో న్యాయస్థానం ద్వారా నగదును బాధితులకు అందజేయడం చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సైబర్ మోసాలు నేరాలపై అవగాహన లేకపోవడం వలన అనేకమంది ప్రజలు సైబర్ నేరగాళ్లు వలలో పడుతున్నారని ఈ మధ్యకాలంలో జేమ్స్ కాలేజీలో ఓ డాక్టర్ సైబర్ నేరగాళ్లు మాయ మాటలు నమ్మి కొంత నగదును నష్టపోయారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకులైన ప్రజలను పోలీసులు, సిబిఐ అని నమ్మించి, భయపెట్టి కొంతమేరకు నగదు ఆన్లైన్



ద్వారా వారి ఖాతాలోకి నగదును జమ చేయించుకుంటారు. ఇటువంటి డిజిటల్ అరెస్టులను ప్రజలు ఎవరూ నమ్మొద్దని పోలీసులు సిబిఐ అని చెప్పి ఎవరు వ్యక్తిగతంగా బాధితులకు ఫోన్లు చేయరుని ఈ వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఇటువంటి సైబర్ నేరగాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు ఎవరికైనా వచ్చినట్లయితే వెంటనే 1930 గాని సంబంధిత పోలీసులకు గాని ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 4 ఏళ్ల జైలు

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** బారువ పోలీసు స్టేషనులో 2016 లో నమోదు కాబడిన హత్యాయత్నం కేసులో ముద్దాయికి 4 సం.రాలు జైలు శిక్ష పడినట్లు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. సోంపేట మండలం, బారువ గ్రామానికి చెందిన తెప్పల కృష్ణారావు, అదే గ్రామానికి చెందిన నాయని యోగేశ్వరరావు మధ్య భూమి విషయమై గొడవలు జరిగేవి. దానికై కోర్టులో కేసులు దాఖలు చేసుకున్నారు. ఇది మనసులో పెట్టుకొని నాయని యోగేశ్వరరావు జులై27 2016న ఉదయం 10.30 గంటల సమయంలో తెప్పల కృష్ణారావు మోటార్ సైకిల్ పై తన వీధి నుంచి వేరొక వ్యక్తిని వెనుక కూర్చోండ బెట్టి, వస్తున్న క్రమంలో బారువ వైపునకు వస్తున్నప్పుడు, నాయని యోగేశ్వరరావు, తెప్పల కృష్ణారావుకి చంపాలనే ఉద్దేశ్యంతో పొడవైన కత్తి తో తలపై కొట్టి హత్యాయత్నంనకు పాల్పడ్డాడు. కృష్ణారావు గమనించి తన కుడి చేయి పెట్టి రక్షించుకున్నాడు. దానితో ఎడమ వైపు తల పైన మరియు చిటికెన వేలికి గాయలు అయినవి. దీనిపై అప్పటి ఎస్ఐ ఈ. శ్రీనివాసరావు హత్యాయత్నం కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి అయిన తర్వాత కోర్ట్ లో చార్జ్ షీట్ వేసినారు. ఈ కేసులో అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దువ్వ జగన్నాయకులు వాదనలు జరుగుగా, ముద్దాయి నాయని యోగేశ్వరరావుపై నేరం రుజువు అయినందున గౌరవ అడిషనల్ జడ్జి కోర్ట్ జడ్జ్ శ్రీ జె శ్రీనివాసరావు గారు 4 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమాన విధించారు, జరిమాన కట్టని ఎడలా మరో 3 నెల సాధారణ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో కోర్ట్ లైజన్ ఆఫీసర్‌గా హెడ్ కానిస్టేబుల్ తెంబ వాసుదేవరావు వ్యవహరించారు.

## యోగాసనాలతో వ్యాధులు దూరం




**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** యోగాసనాలతో వ్యాదులు దూరమవుతాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. కళింగపట్నం బీచ్ వద్ద యోగాంధ్రను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ నెల 14వ తేదీన 2 వేల మందితో ఆర్ట్స్ కళాశాల మైదానంలో మాక్ యోగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. పి.జగదీష్, డిపిఓ కె. భారతి సౌజన్య, డ్వామా పీడీ సుధాకర్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతిశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ మేరీకేథరీన్, గార మండల తహసీల్దార్ ఎం.చక్రవర్తి, సర్పంచ్ బి.లలిత, కళింగపట్నం ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, యోగాసనాలు చేయించిన ఇన్స్ట్రక్టర్లు పాంద్రంకి మురళీకృష్ణ, తంగి స్వాతి, ఎన్.కల్పన, గోవింద్, నాగలక్ష్మి, ఆయుష్ సిబ్బంది జె.చంద్రశేఖరరావు, శ్రీకాకుళం నగర వాసులు, కళింగపట్నం ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారికి అండగా ఎన్టీఆర్ ఎంఎస్ఎస్ టీం

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** నటసింహం బాలకృష్ణ అభిమానులు సేవా తత్పురుషులని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కాలనీ టీడీపీ కార్యాలయంలో నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకల సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ బాలకృష్ణ జన్మదినవేడుకలు సేవా కార్యక్రమంతో చెయ్యటం భావోద్వేగంగా ఉందని, ఎన్టీఆర్ ఎం.ఎస్.ఎస్ టీం డేవిడ్ మాదారపు, తండ్రి వెంకటేష్ అడుగుజాడల్లో నిలుస్తూ, వారి ఆధ్వర్యంలో టెక్కలి చెందిన ఆరునెలల చిన్నారికి అండగా నిలిచారని, చిన్నారి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుందని, ఎన్టీఆర్ ఎం.ఎస్.ఎస్ టీం సభ్యుల సహకారంతో ఆ చిన్నారికి 25 వేల రూపాయలను చిన్నారి తల్లితండ్రులకు అందించటం మాటలకందని సంతోశాన్నిచ్చిందన్నారు. అన్న సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ, మోక్షజ్ఞ అభిమానులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు , ఎన్టీఆర్ ఎం.ఎస్.ఎస్ టీం సభ్యులు నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగించటం ఆనందదాయకమన్నారు. అనంతరం



మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గొండు. శంకర్ శ్రీకాకుళం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచారని, ఊహకందని అత్యధిక ఓట్లతో గెలుపొంది, శ్రీకాకుళాన్ని అభివృద్ధి, ప్రగతిపథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంది, ప్రతీ సమస్యకు తత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ అందరి అభిమానాలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో అన్న ఎన్టీఆర్ అభిమానులు, నట సింహం బాలకృష్ణ అభిమానులు, ఎన్టీఆర్ ఎం.ఎస్.ఎస్ టీం సభ్యుల బృందం, కళ్యాణ్ రామ్, మోక్షజ్ఞ అభిమాన బృందం, టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సరుబుజ్జిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**సరుబుజ్జిలి, జూన్ 10(వార్త):** సరుబుజ్జిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కూటికుప్పల తారకేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా బెండి శ్యామలరావు, ఉపాధ్యక్షులుగా బాడాన మహేష్ , ప్రధాన కార్యదర్శిగా బాగాది భాస్కరరావు , సంయుక్త కార్యదర్శిగా ఎస్ అసిరి నాయుడు, కోశాధికారిగా ఎండ అన్నందొర , న్యాయ సలహాదారులుగా బగాది ధనుంజయరావు, కార్యవర్గ సభ్యులుగా సీపాన టాప్ తవిటి నాయుడు, బలగ సింహాచలం, పల్లి సీతారాం,కూటికుప్పల కోటి, సిర్ల గౌరీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఏపీడబ్ల్యూజే రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడతానని నూతన అధ్యక్షులు తారకేశ్వరరావు తెలిపారు.

## నేడు మందస మండల సమావేశం

**మందస, జూన్ 10(వార్త):** మందస మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన ఈ నెల 11న జరుగుతుందని ఎంపీడీఓ వై.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులందరు హాజరవుతారని, అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలుతో సమావేశానికి హాజరు కావలెనని ఆయన కోరారు.

## వ్యాపారానికి ప్రభుత్వ సహకారం



**మందస, జూన్ 10(వార్త):** మహిళా సంఘాలలో వ్యాపారాలు చేస్తున్న వారందరికీ ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని వెలుగు ఐటిడిఏ. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. స్థానిక మండల మహిళా సమాఖ్య పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలలో సభ్యులు వ్యక్తిగతంగా ఏదైనా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు, ఉత్పత్తి కి సంబంధించిన కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారందరికీ ఉమెన్ లెడ్ యాక్టివిటీ పేరుతో వ్యక్తిగతంగా మీ వ్యాపార అభివృద్ధికి అవసరమైనంత పరపతి సహకారం చేయాలని ప్రభుత్వం బ్యాంకులను ఆదేశించినట్లు వివరించారు. మండల పరిధిలో అందరూ బ్యాంకు అధికారులు కూడా పాజిటివ్ గానే అర్హులందరికీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పంచ సూత్రాలు పాటిస్తున్న మహిళా సంఘాలకు వెలుగు సిబ్బంది అంతా ప్రోత్సహించి వారికి అవసరమైన రుణ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు సవర కాంతమ్మ, మెట్ట శారద, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు తారకమోహన్, స్వామినాయుడు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** భారత్ ప్రభుత్వ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, వైద్య ఆరోగ్యశాఖ సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీస్ ఆవరణలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు రక్తదానం పై అవగాహన కల్పించారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగోజీ మాట్లాడుతూ రక్తదాత ప్రాణదాత, స్వచ్ఛంద రక్తదాతల వల్లనే అనారోగ్యానికే గురైన వారు కోల్పొని పునర్జన్మ పొంది జీవిస్తున్నారన్నారు. కాలేజీ పరిపాలన అధికారి బి. తిరుపతిరావు మాట్లాడుతూ రక్తదాతలను గౌరవించుకోవడం మన సంప్రదాయం అన్నారు. వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.చిట్టిబాబు మాట్లాడుతూ తలసీమియా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులు, దాతల వలనే జీవించగలుగుతున్నారు, రెడ్ క్రాస్ ప్రతినిధులు కే సత్యనారాయణ, పి చైతన్యకుమార్, ఎన్ ఉమాశంకర్ రక్తదాన ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బెల్లుపడలో విత్తనాల పంపిణీ



**ఇచ్ఛాపురం, జూన్ 10(వార్త):** బెల్లుపడ సచివాలయంలో గల రైతు సేవా కేంద్రంలో విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఆసి లీలరాణి, నీటి సంఘం అధ్యక్షుడు -కోచర్ల ధనుంజయ రెడ్డి,, కూటమి నాయకుల, వ్యవ సాయ సహాయకులు మల్లేశ్వర రావు మరియు రైతులు పాల్గొన్నారు. కూటమి నాయకుల మాట్లాడుతూ 9 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాలకు వచ్చి నమోదు చేసుకోవాలన్నారు.



## గర్భిణులకు మధ్యాహ్న భోజనం

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** శ్రీ సత్యసాయి సేవా సంస్థలు జిల్లాలో సుమారు 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతినెల తొమ్మిదవ తేదీన వైద్య పరీక్షలకు వచ్చే గ్రామీణ గర్భిణీలకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్నట్లు జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు సూర రామచంద్రరావు తెలిపారు. మంగళవారం ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు విచ్చేసిన సుమారు 60 మంది గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం అందించే సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్షణరావు సూచన మేరకు జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుదూర ప్రాంతాల నుండి వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు ప్రతినెల ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని... శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామీణ పేదరికాన్ని తొలగించుటకు గ్రామీణ నిరుపేద మహిళలకు శ్రీ సత్య సాయి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంద్వారా కుట్టు శిక్షణ, మగ్గం, జర్దోసి మొదలగు స్వయం ఉపాధి శిక్షణల ద్వారా జిల్లాలో వివిధ గ్రామాలలో ఇప్పటికి సుమారు 4000 మంది శిక్షణ పొందిన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబాలకు సహాయపడుతున్నారని తెలియజేశారు. బాబా వారి 100వ పుట్టినరోజు సందర్భంగా ఈ సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉషశ్రీ, అల్లినగరం రామారావు మాస్టారు, లోలుగు నూకరాజు, శ్రీధర్, గుప్తా, శ్రీను, సూరిబాబు, సాయి మనోజ్, సాయి, పుణ్యవతి, పద్మ, తిరుమల, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ నూతన కమిటీని అభినందించిన విప్



**ఇచ్ఛాపురం, జూన్ 10(వార్త):** టీడీపీ మండల నూతన కార్యవర్గం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అశోక్‌ను మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం మాట్లాడుతూ ఈ మండలం లో ఒక మైనారిటీ వర్గానికి చెందిన తనపై ఇంతటి బాధ్యతను ఇచ్చిన మండల్ టీమ్ కు , ఎమ్మెల్యే, ఎంపీ, లోకేష్ చంద్రబాబుకు ఋణపడి ఉంటానని, పదవి కాలం లో పార్టీ కి బలోపేతం చేయడానినికి, పార్టీ కేడర్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ దక్కత కామేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.దుర్యోధన్, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవ్, సూర్యనారాయణ, బాబ్జి, లోహిదాస్, ఆసి మాధవ్ రావు, రామారావు పాల్గొన్నారు.

## కంటైనర్ వైన్ షాప్ వేరే చోటుకి మార్చాలి



**ఇచ్ఛాపురం, జూన్ 10(వార్త):** ఈదుపురం, కేసుపురం మధ్యలో కి నూతనంగా షిఫ్ట్ చేసిన కంటైనర్ వైన్ షాప్ వేరే చోటుకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే ఈ దుపురం లో రెండు మద్యం షాప్ లు ఉండగా మూడో షాప్ ఏర్పాటుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిగమనంద గీత ఆశ్రమం, రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పరిసరాల్లో సమీపంలో ఉన్నాయని అన్నారు. వేరే చోటుకి తరలించాలని కోరుతున్నారు.

## ఘనంగా రామకృష్ణ జన్మదిన వేడుకలు

**మందస, జూన్ 10(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, అగ్నికుల క్షత్రియ జిల్లా నేత మడియా రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రామకృష్ణ అభిమానులు కేశుపురం గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, అభిమానులు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిసి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. జన్మదిన వేడుకలు జరిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని హేమేశ్వరరావు, బమ్మిడి దుర్యోధన, బమ్మిడి సంతోష్ కుమార్, దున్న హరి, చిట్టి, గోపి, దున్న బుజ్జి, బొడ్డు చిన్నారావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గ్రామ దేవతల సిరిమానోత్సవం

**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** అమ్మదయతో రాష్ట్రం శుభీక్షమని, శ్రీకాకుళం ప్రజలతోపాటు, శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. స్థానిక కొత్తపేట పరిసర ప్రాంతాల ఆరాధ్య గ్రామదేవత సిరిమానోత్సవాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ అమ్మ దయతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి, సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భావి నేత లోకేష్ బాబు సిరిమానోత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా సిద్ధం చెయ్యాలని ప్రత్యేక శ్రద్ధ వహించారని, అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం జరగటం ఆనందంగా ఉందన్నారు. స్థానిక కొత్తపేట నుండి జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంతాల వరకు కాలువాల వ్యవస్థ, శానిటైజింగ్, విద్యుత్ స్థంబాలు, విద్యుత్ అంతరాయాలు, ప్రమాద అవకాశాలపై క్షుణ్ణంగా పరిశీలించామని, భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులతో జాగ్రాత్తవహించామన్నారు. అమ్మదయ ఉంటె, అన్నీ ఉన్నట్లేనని, అమ్మని దర్శించుకొని, తనివితీరా



సిరిమానోత్సవాలను ఆస్వాదించాలన్నారు. పోలమ్మతల్లి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకొని, సిరిమానోత్సవాలకు భక్తుల సౌకర్యాలపై ఆరాతీసి తీసుకోవాల్సిన బాధ్యతలను, వివరించారు. త్రాగు నీటి సౌకర్యం, ప్రథమచికిత్స, అంబులెన్సు సర్వీస్, మజ్జిక పంపిణీ, ట్రాఫిక్ నిబంధనలు, కోవిడ్ నిబంధనలు పరిశీలించి తగు సూచనలను అందిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తూ ఆనందంతో మునిగితేలారు. ఎమ్మెల్యేగా కాకుండా, సామాన్యునిగా అందరితో కలసి నృత్యాల ఆనంద హేలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డివిజన్ ఇంచార్జి, కొత్తపేట పరిసర అధికారులు, గ్రామస్థులు, టీడీపీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, జూన్ 10(వార్త):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. మంగళవారం వివిధ వార్డులలో మున్సిపల్ కమిషనర్ ంచారు. కాశీబుగ్గ 17 వ వార్డు సాయికాలనీలో రోడ్ లు స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించి, ఎంపీడీవో కార్యాలయం రోడ్, తిలక్ నగర్ లలో డ్రైన్ లను తానే స్వయంగా పరివేక్షించి పరిశుభ్రత చేయించారు. కాశీబుగ్గ ఓల్డ్ బస్ స్టాండ్ లో డంపర్ బిన్ ను కాంపేక్టర్ వెహికల్ తో ఖాళీ చేయించి, 21వ వార్డు పోతనపల్లి వారి వీధిలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ప్రాసెస్ ను పరిశీలించారు. పలాస 24వ వార్డు పురుషోత్తపురం ముత్యాలమ్మ పార్క్ ఎదురుగా ఉన్న మేజర్ డ్రైన్ పరిస్థితిని పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కాశీబుగ్గ ఓల్డ్ బస్ స్టాండ్ రోడ్లో గల అన్నా క్యాంటీన్ ను రోజువారి తనిఖీల్లో భాగంగా మంగళవారం కూడా అల్పాహార ఫుడ్ సమయంలో ఇన్స్పెక్ట్ చేయడమైనది. ఫుడ్ యొక్క నాణ్యత, రుచి చాలా బాగుందని కమిషనర్ శ్రీ నడిపేన రామారావు గారు తెలియజేశారు. కార్యాలయంలో ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి ప్లాన్లు లేకుండా నిర్మాణం అవుతున్న అక్రమ కట్టడాలను గుర్తించి సదరు బిల్డింగ్ యజమానిపై కోర్టులలో కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. అనధికార లేఔట్లను కూడా గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొన వలసిందిగా ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారి వరభూషణరావు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మతల్లి ఉత్సవాలు

**మెళియాపుట్టి, జూన్ 10 (వార్త):** మెళియాపుట్టి మండల కేంద్రంలో మర్రిపోలేరమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలను ముగింపు సందర్భంగా మంగళవారం మహిళలు ఘటాలతో గ్రామమంతా తిరిగి అమ్మవారి ఆలయాన్ని చేరుకొని ఘటాలతో ముక్కులను చెల్లించుకున్నారు. మొదటి రెండు రోజులు గ్రామంలోని మిగతా దేవతలకు పూజ పూజారి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సోమవారం నాడు మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాలను సైతం నిర్వహించారు. సుమారు 80 సంవత్సరాలు పైబడి నిర్వహిస్తున్న అమ్మవారి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న వారాల పూజా కార్యక్రమాలకు గ్రామానికి చెందిన వేరువేరు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరు సాధ్యమైన మేరకు హాజరై పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుదీర్ఘకాలం అనంతరం గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు, యువకులు భాజా భజంత్రీలతో గ్రామంలో రెండు రోజులపాటు వివిధ వేషధారణలతో గ్రామస్థులను అలరించారు. ఒక దశలో మంగళవారం ఉదయం వర్షం కురవడం, విద్యుత్ అంతరాయం, తదితర అంశాల పట్ల ప్రజలలో కొంత నిర్లిప్త చోటు చేసుకున్న తదుపరి వాతావరణము అనుకూలించడంతో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఘటాలతో అమ్మవారి ఊరేగింపులో ఎక్కడ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా



పోలీసు బందోబస్తు సైతం ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్తులు, కమిటీ సభ్యులు, యువకులు, ప్రతి ఒక్కరూ కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించారు.

# సాక్షి ఛానల్, పేపర్‌ను వెంటనే రద్దు చేయాలి




**పలాస, జూన్ 10(వార్త):** అమరావతి మహిళలపై సీనియర్ జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పలాస ఇందిరాగాంధీ చౌక్ వరకు మహిళలతో భారీ ర్యాలీతో రోడ్డెక్కారు. పలాస టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు సందర్భంగా పలువురు తెలుగు మహిళలు మాట్లాడుతూ కృష్ణంరాజుని అరెస్టు చేయాలి,సాక్షి ఛానల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నినదిస్తూ ఆందోళనలతో కదం తొక్కారు. మహిళల మనోభావాలు కాపాడాలంటూ మానవహారంతో నిరసన తెలియజేశారు. తప్పుడు రాతలు రాసిన సాక్షి పత్రిక ప్రతులను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వేంకటేశ్వరలో రక్తదానంపై అవగాహన

**ఎచ్చెర్ల, జూన్ 10 (వార్త):** ఎచ్చెర్ల వేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీస్ ఆవరణంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగోజి మాట్లాడుతూ రక్తదాత ప్రాణ దాత అని తెలిపారు. స్వచ్ఛంద రక్తదాతలు వల్లనే అనారోగ్యానికే గురైన వారు పునర్జన్మ పొందుతున్నారన్నారు. కాలేజీ పరిపాలన అధికారి బి.తిరుపతిరావు మాట్లాడుతూ రక్తదాతలను గౌరవించుకోవడం మన సంప్రదాయం అన్నారు. వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.చిట్టిబాబు మాట్లాడుతూ తలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులు రక్తదాతల వల్లే జీవించగలుఉతున్నారన్నారు. రక్తం కొరత తీవ్రంగా ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, పి.చైతన్య కుమార్, ఎన్.ఉమాశంకర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబరం.. సిరిమాను సంబరం



**శ్రీకాకుళం, జూన్ 10(వార్త):** శ్రీకాకుళం పట్టణం, పాత శ్రీకాకుళంలో కొలువుదీరిన పెద్దమ్మ తల్లి, నూకలమ్మ తల్లి సిరిమానోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సిరిమానోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సిరిమానోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పటిష్ట బందోబస్తు నడుమ సిరిమాను ఊరేగింపు ప్రశాంతంగా జరిగింది. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు తగు చర్యలు చేపట్టారు. శ్రీకాకుళం టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద బందోబస్తును పర్యవేక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాలు పార్కింగ్ క్రమ పద్ధతిలో నియంత్రిస్తూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.







## 505 మొబైల్ ఫోన్లు రికవరీ చేశాం

**❋ ఫోన్లు చోరీకి గురైతే తక్షణం సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయండి**

**❋ ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ❋ బాధితులకు ఫోన్లు అందజేత**

**శ్రీకాకుళం క్రైం, జూన్ 10(వార్త):** సుమారు 80 లక్షల విలువైన 505 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గత నాలుగు నెలలు వివిధ కారణాలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు ఎస్పీ అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్లను పోగొట్టుకుంటే వెంటనే సిఈఐఆర్ పోర్టల్, https://www.ceir.gov.in అనే పబ్లిక్ వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవా లన్నారు. మొబైల్ ఐఎంఈఐ నెంబర్ల ద్వారా ట్రాక్ చేసి రికవరీ చేస్తున్నా మన్నారు. శ్రీకాకుళం జిల్లాలో గత నాలుగు నెలల కాల వ్యవధిలో సుమారు 505 ఫోన్ల ను రికవరీ చేయడం జరిగిందన్నారు. మరికొన్ని చేయాల్సివుందని చెప్పారు. మొబైల్ ఫోన్లు వాడే ప్రతి ఒక్కరు ఫోన్‌లోనే సెక్యూరిటీ లాక్ వేసు కోవాలని సూచించారు. ఫోన్లు రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టిన సైబర్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, ఎస్‌బీ సీఐ ఇమాన్యుల్ రాజు, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస్, సైబర్ సెల్ ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546